విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

వాలంటరీ పోస్టులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలో రెండు ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్ట్ లకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో ఏం భాస్కర్, పరిపాలనాధికారి సి శ్రీనివాసులు, వాలంటీర్ అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. మండలంలోని జమ్మవరం లో ఒకటి, రాజవోలు లో ఒకటి పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇంటర్వ్యూలలో ఎన్నికైన వారిని త్వరలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు ఎంపీడీవో భాస్కర్ తెలిపారు.

యోగాతో ఆరోగ్యం,మానసికోల్లాసం: పోర్టు సీఈఓ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: యోగా వల్ల ఆరోగ్యంతో పాటు శారీరక,మానసిక ఉల్లాసం కలుగుతుందని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు వెల్లడించారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు లో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .పోర్టు ఉద్యోగులు ,కార్మికులు, ఉల్లాసంగా ఉత్సాహంగా యోగ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోర్టు సీఈఓ యోగా తో ఆరోగ్య పరిరక్షణతో పాటు శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని నేటి దైవందిన జీవన విభాగంలో యోగ ఒక భాగం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒత్తిడి లేని జీవన విధానం గడిపేందుకు యోగ ఎంతో ఉపయోగ పడు తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.యోగా కు పుట్టినిల్లు భారతదేసమని నేటి సమాజంలో యోగ కు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేకమైన గుర్తింపు పొందిందన్నారు. అన్ని వయసుల వారు యోగాతో మంచి ఆరోగ్యం తో పాటు రోగనిరోధక శక్తి పెంపునకు దోహదపడుతుందనున్నారు . ఈ కార్యక్రమంలో సి ఓ ఓ సంజయ్ కోత, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ,కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్ ,హెచ్ఆర్ డీజీఎం సిహెచ్ శ్రీనివాస్, అడ్మిన్ ఏ జి ఎం గంగా సతీష్, గుడివాడ శ్రీకాంత్ ,రాజేష్ రంజన్ ,రామానంద్ యాదవ్, సెక్యూరిటీ డీజీఎం మనోహ ర్ బాబు ,పి శ్రీనివాసులు, వివిధ విభాగాల హెచ్ఓడిలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

వివిఎస్‌యులో యోగా దినోత్సవం

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో నయాగో ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సౌజన్యంతో 9వ అంతర్జా తీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగ, ఆయు ర్వేదం అనే రెండు ముఖ్యమైన అంశాలు మన దేశ సంప్రదా యకంగా ఎంతో ప్రాముఖ్యమైనవన్నారు. ఈ రోజు ప్రపంచం మొత్తం యోగ ను దైనందిన జీవితంలో ఒక భాగం గా అలవాటు చేసుకున్నారన్నారు. ప్రస్తుతం నెల కొని వున్నా పరిస్థితులలో మన సంప్రదాయ పద్ధతులు అయిన యోగ ఆయుర్వేదంను అందరు ఆచరించాలని కోరారు. మినిస్ట్రీ అఫ్ ఆయుష్ వారు యోగ, ఆయుర్వేదంను శాస్త్రీయ పద్ధతిలో వాటి ప్రాముఖ్యతను తెలి య చేయటానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విశ్వ విద్యాలయం యోగ మీద ఒక ప్రత్యేకమైన 3 నెలల సర్టిఫికేట్ కోర్స్ ను ప్రారంభించిన రిజిస్ట్రార్ ఆచార్య పి రామ చంద్రా రెడ్డి అన్నారు. తదనంతరం స్థానిక సర్టిఫైడ్ యోగ ప్రాక్టీషనర్ జి నరేష్ కుమార్ అంతర్జాతీయ యోగా దిన ప్రోటోకాల్ లో వున్న వివిధ రకాల యోగాసనాలు చేసి చూపిం చారు. యోగ ప్రాముఖ్యతను అర్థవంతంగా అందరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ్ ఆనంద కుమార్ బాబు, సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం, పి ఆర్ ఓ డా కోట నీల మణికంత , వాలంటీర్లు పాల్గొన్నారు. నయాగో ఎద్యు కేషనల్ ట్రస్ట్ డైరెక్టర్ సాయి విగ్నేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్, డా.రవి కుమార్ తెలిపారు. ప్రస్తుత దైనందిక జీవితంలో ఒత్తిడిని అధిగమించి, శారీరిక, మానసిక ఆరోగ్యవంతమైన జీవితం కోసం యోగ ను సాధన చేయవలసిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.దీనిలో భాగంగా కళాశాల ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్, డా. శంకర్ రావు, స్థానిక పిరమిడ్ ధ్యాన గురువు వేణు గోపాల్ ఆధ్వర్యంలో అనేక రకాలైన యోగాసనాలను, ప్రాణయామ, ధ్యాన ప్రక్రియలను విద్యార్థులు, కళాశాల సిబ్బంది చేత సాధన చేయించారు.

సాయిబాబా గుడిలో అన్నదానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూ రు పట్టణంలో వెలసిన శిరి డి సాయిబాబా దేవ స్థానవంలో 33 వ వార్షి కోత్సవ సందర్భంగా బుధవా రం విశేష పూజలు, అభిషే కాలు నిర్వహించి ఉదయం 12 గంటల హారతి అనంతరం స్వర్గీయ (మినుముల) దామిశెట్టి సురేష్ కుమాడు సాయి విఘ్నేష్ కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో విశేష సంఖ్యలో బాబా భక్తులు, పూజ కార్యక్రమంలో అన్నదానంలో పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ మండలం అక్కచెరువుపాడు గ్రామంలో మైనారిటీస్ పిల్లల కోసం నిర్మిస్తున్న రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ ఎం హరి నారాయణన్ బుధవారం పరిశీలించారు. ఇంకా చేపట్టవలసిన పనులకు రీకాస్ట్ ఎస్టిమేషన్ తయారు చెయ్యాలని ఇఇని ఆదేశించారు. కావలసిన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను పూర్తి చేయటానికి కృషి చేస్తానన్నారు. బిల్డింగ్ నిర్మాణాలు పూర్తయ్యాయని, తరగతి గదులలో ఫ్లోరింగ్ కూడా పూర్తయిందని, హాస్టల్ భవనాలు, కిచెన్ రూమ్ దార్మెటరీ అధ్యాపకుల క్వార్టర్లు, ఫ్లోరింగ్ ,ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వైరింగ్, పెయింటింగ్ తదితర పనులు చేపట్టవలసి ఉందని ఈఈ హనుమంతరావు, కలెక్టర్ కు వివరించారు.ఇప్పటివరకు సుమారు 10 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేశామని, కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని నోటీసులు కూడా జారీ చేశామని కలెక్టర్ కు వివరించారు. భవనాల నిర్మాణం పూర్తి చేయడానికి ఇంకా నిధులు అవసరం ఉందని ఏపీఇడబ్ల్యుఐడిసి ఇ ఇ కలెక్టర్ కు తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ నుండి నాడు నేడు కింద 69 లక్షలు ఇచ్చారని, సర్వశిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ కలెక్టర్ కు తెలిపారు. వాటితో తరగతి గదుల భవనానికి ఫ్లోరింగ్ పూర్తి చేశారని తలుపులు,

కిటికీలు ప్లంబింగ్, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయవలసి ఉందని ఏఈ కలెక్టర్ కు తెలిపారు. ఇంకా చేపట్టవలసిన పనులకు రీ కాస్ట్ ఎస్టిమేషన్ తయారు చేయాలని , ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి, ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి భవనాలు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలో డిఇఓ గంగాభవాని ,సర్వ శిక్ష ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ఉషారాణి ప్రిన్సిపల్ కామేశ్వరి, ఏపీఇడబ్ల్యుఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హనుమంతరావు, డి ఇ, ఏఇ పాల్గొన్నారు.

బోగోలులో జేసీ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించిన అనంతరం బోగోలు సచివాలయాన్ని తనిఖీ చేసి జగనన్న సురక్ష కార్యక్రమం సచివాలయం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముంగమూరు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఆయన పంచాయతీ

పరిధిలో జరుగుతున్న రీసర్వే పనులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనా నాయక్ , బోగోలు మండల డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, కావలి డివిజనల్ సర్వేయర్ వాసుదేవరావు, బోగోలు సర్వేయర్ శ్రీనివాసులు రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పేదలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి: ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు ఆధ్వర్యంలో దాదాపు 1200 ఓ.ఆర్.ఎస్. పాకెట్లను బుధవారం పంపిణీ చేశారు. ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ కావలి అధ్యక్షురాలు శారద సూచన మేరకు కావలి పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్ వద్ద రాధాకృష్ణ మెడికల్ ఏజెన్సీ వారి సహకారంతో కావేరిగుంటలోని పేదలకు, పెంకుల ఫ్యాక్టరీ సమీపంలో, కావలి చెరువు కట్ట దగ్గర నివసించే బడుగు బలహీన వర్గాల వారికి దాదాపు 1200 ఓ.ఆర్.ఎస్.పాకెట్స్ వితరణ చేశారు. దామ మధుసూధన రావు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పేదలకు ఓ.ఆర్.ఎస్.పాకెట్స్ అందించిన రాధాకృష్ణ మెడికల్ ఏజెన్సీస్ యజమాని జగదీశ్వరి, మహేష్ లకు ధన్యవాదములు తెలుపు తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో శారద, శ్రీనివాసులు, ఖాదర్ బీ, నూరుద్దీన్ పాల్గొన్నారు.

సంయుక్త సంరక్షణ పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని వెంగళరావు నగర్ కు చెందిన విశ్రాంత లెక్చరర్, సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యుడు యమ్ వి యస్ ప్రసాద్ రావు కుమారుడు అనీల్ కుమార్ జన్మదినం సందర్భంగా పట్టణం లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, యమ్ వి యస్ ప్రసాద్ రావు, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా, సంస్థ సభ్యులు విశ్రాంత ప్రధానో పాధ్యా యులు యమ్ అజిత్‌బాబు, ప్రధానో

పాధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి పా ల్గొన్నారు.

గోపన్నపాలెంలో కాకర్ల వైద్య సేవలు

విశాలాంధ్ర- జలదంకి: గోపన్నపాలెం లో బుధవారం కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయగిరి నియోజక వర్గంలో సంజీవని ఆరోగ్య రథం 32వ రోజు గోపన పాలెం గ్రామానికి వచ్చింది. 162 మంది వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా జలదంకి మండలం మాజీ మండల ఉపాధ్య క్షులు తల్లపనేని మధుసూదన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ చేస్తున్న సేవలు వెలకట్ట లేనివి అన్నారు. వింజమూరులో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ఎందరో నిరుపేదలకు ఆకలి తీరుస్తుం దన్నారు. నియోజకవర్గంలో వివి ధ ప్రాం తాల్లో ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలి వేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తున్నా యన్నారు.ఈ కార్య క్ర మంలో గంట

అశోక్, గునుపాటి వెంకటరమణారెడ్డి, కొల్లా రాధాకృష్ణ, మహేశ్వం రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - కలువాయి : ఆర్బిఐ ఆధ్వర్యంలో ఏపీజీ బ్యాంకు కలువాయ శాఖ వారి ద్వారా మండలంలోని గవర్నమెంట్ అన్ని హైస్కూల్ లలో 8 9 10 తరగతిలో విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలను బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు మండల విద్యాశాఖ అధికారి 2 జీ.శేషగిరిరావు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్. మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షతన ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి కుల్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని ధరణి ద్వితీయ, తృతీయ బహుమతి చీపినాపి ఉన్నత పాఠశాల విద్యార్థినిలు, తాసిఫా, హఫీజ గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ.5000 ద్వితీయ బహుమతి రూ.4000 తృతీయ బహుమతి రూ.3000 , ప్రశంస పత్రాలను బ్రాంచ్ మేనేజర్ చేతుల మీద విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో

ఉపాధ్యాయులు బీ.పెంచల నరసింహులు .రత్నం. రాజయ్య శ్రీనివాసరెడ్డి సిఆర్పిలు మహేశ్వర్, పెంచలయ్య పాల్గొన్నారు.

ఘనంగా నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం తాతిపల్లి గ్రామం లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువు తున్న తెగచర్ల నవీన్ కుమార్ తోటి విద్యార్థులతో పుట్టిన రోజును బుధవా రం ఘనంగా నిర్వ హించారు.ఈ సంద ర్భం గా పాఠ శాల ప్రధా నోపాధ్యాయులు డీ.సుబ్బయ్య, ఉపాధ్యాయులు షేక్. ఎం.గౌస్ మొహిద్దీన్ నవీన్ కుమార్ కు మిఠా యిలు అందించి జన్మదిన వేడుకలు తెలిపారు. పా ఠశాలల్లోని విద్యారు లందరూ జన్మదిన వేడుకల పాటలు పాడుతూ జన్మదిన శుభాకాంక్షలు నవీన్ కుమార్ కు తెలిపారు. ఈ పాఠశాలలో ప్రతివిద్యార్థి పుట్టి నరోజు

పండుగను వైభవంగా నిర్వహిస్తుంటారు.

యోగాతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ధ్యానం, యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని ధ్యా నం మోటివేటర్స్ భాస్కర్, సీన య్య, జనార్ధన్ తెలిపారు. ప్రపం చ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని ఏఎస్ పేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో భాస్కర ఆధ్వర్యంలో యోగ, ధ్యానం క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానం గురువులు ఏ భాస్కర్ సీనయ్య జనార్ధన్లు ధ్యానం వల్ల ఉపయోగాలు యోగ వల్ల కలిగే మానసిక ప్రశాంతత గురించి విపులంగా తెలిపారు. ఎంపీపీ పద్మజా రెడ్డి మాట్లాడుతూ యోగా ధ్యానం ప్రతి మనిషికి ఎంతో ఉపయోగకరమైనవని నిత్యజీవితంలో యోగ ఒక భాగంగా చేయాలన్నారు. అందువల్ల రోజంతా జరిగే అనేక సమస్యల నుంచి ప్రశాంతత చేకూరితోందన్నారు. ఎంపీడీవో ఎం భాస్కర్ మాట్లాడుతూ ఉద్యోగులు వారి విధి నిర్వహణలో ఎన్నో సమస్యలతో సతమతమవుతుంటారని అందువల్ల ప్రతి ఉద్యోగి ధ్యానం, యోగ చేయాలన్నారు. ఏపీఓ వెంకటనారాయణ వివిధ భంగిమల్లో యోగాసనాలు వేసి చూపించారు. పరిపాలనాధికారి సి శ్రీనివాసులు యోగా దినోత్సవం లో పాల్గొన్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సతీష్, ఉపాధి హామీ, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-రాపూరు: యు వనేత, మాజీ మంత్రి, టిడిపి జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్ర వెంకటగిరి నియో జ వర్గం రాపూరు పట్ట ణంలో విచ్చేసిన సంద ర్భంగా పట్ట ణ అధ్యక్షులు, టిడిపి తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ ఆధ్వర్యంలో వేల మంది తో యువనేతకు ఘన స్వాగతం పలికారు. ఈ పాద యాత్రలో భాగంగా మైనారిటీ మహిళలు, మత పెద్దలు , మైనార్టీ నాయ కులు ఘన స్వాగతం పలికారు. షేక్ ముక్తార్ ఆధ్వ ర్యంలో యువనేత నారా లోకేష్‌కి ముస్లిం మైనార్టీ సంప్ర దా యం ప్రకారం తలకు టోపీ చేతికి కంగన్ పూల బొకేతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్య క్షులు గజరా వేణుగోపాల్ నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఖాన్, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాషా, సిహెచ్ మహేష్, సంకల పాపయ్య, షేక్ లతీఫ్, షేక్ సికిందర్, సయ్యద్ మహాభాష, షేక్ గౌస్ మదిన్, షేక్ రసూల్, షేక్ అప్ రోజ్, ముస్లిం మైనారిటీ నాయకులు, మత పెద్దలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా లో వైసీపీ కంచుకోటను లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర షేక్ చేస్తుందని టిడిపి సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అన్ని స్థానాల్లో గెలుపు సాధిస్తుందని కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ ఆఫీస్ లో పాదయాత్ర పై సన్నాహక సమావేశం కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి నగర అధ్యక్షులు మధు తోకలిసి నిర్వ హిం చారు. అంతకు ముందు టిడిపి సీనియర్ నేత తూపిలి రఘునాథ్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ సిటీ నియోజక వర్గంలో జరిగే పాదయాత్ర పై 8 నుంచి 14 డివిజన్ల కు చెందిన క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించి

పలు సూచనలు చేశారు. పాదయాత్రను విజయవంతం చేసేం దుకు అందరం కలిసి సమిష్టిగా కృషి చేయాలని పిలుపిచ్చారు. మాజీ కార్పొరేటర్ పిట్టసత్య , శ్రీనివాసులు, జాఫర్ షరీఫ్, మొయినుద్దీన్, ఇక్బాల్, కిషోర్, జనపల సుధీర్, వెంకయ్య యాదవ్ రియాజ్ ,వార్డు అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

యువగళంలో లోకేష్‌కు ఎంఆర్‌పిఎస్ వినతి

విశాలాంధ్ర-రాపూరు: యువగళం పాదయాత్రలో భాగంగా మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు పాదయాత్ర వెంక టగిరి నియోజకవర్గంలో ని రాపూరులో ప్రవేశించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. గతంలో టిడిపి ఎస్సీ వర్గీకరణ చేసిందని వర్గీక రణ సమయంలోనే మాదిగలు అభివృద్ధి చెందారని స్వాతంత్రం వచ్చి 50 సంవత్సరాలు 20వేల ఉద్యోగా లు వస్తే ఎస్సీ వర్గీకరణ జరిగిన ఐదు సంవత్సరాల్లో 22,500 ఉద్యోగాలు మాదిగలకు వచ్చా యని ఎంతోమంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఉన్నత కాలేజీలో సీట్లు సంపాదించారని స్వార్థ పరులు సుప్రీంకోర్టు కెళ్లి రద్దు చేయించారని ఇప్పటికే 19 సంవత్సరాలు నుండి పోరాటం చేస్తూనే వున్నామని 2014 ఎన్నికల్లో ఉదయీకరణ చేస్తామని మాటిచ్చి నందుకు అటు తెలంగా ణలో ఇటు ఆంధ్రప్రదేశ్‌లో టిడిపిని గెలిపించిందన్నారు. అధికారం లోకి వచ్చిన తర్వాత యూటర్న్ తీసుకుని వర్గీకరణ అంశాన్ని పక్కన పెట్టారని ఎంఆర్‌పీఎస్ నాయకులు వివరించారు. టిడిపి మేనిఫెస్టోలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చేర్చాలని ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమై న ప్రకటన చేయాలని ఎంపీలు చేత పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పార్లమెంట్లో మాట్లాడించాలని వికలాం గులకు రూ.6 వేలు పెన్షన్, రాజకీయాల్లో నా లుగు శాతం

రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ తో కూడుకున్న వినతి పత్రాన్ని ఎమ్మార్పీఎస్ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి గోవింద రంగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాపూరు మండల అధ్యక్షులు మద్దూరు శ్రీనివాసు లు మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాపూర్ మండల అధ్యక్షులు శాసన శ్రీనివాస్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాపూర్ మండల అధ్యక్షులు టి పెంచలనరసయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకు లు సర్వేపల్లి శ్రీనివాస్, జల్సా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పర్మినెంట్ చేసేంత వరకు పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వ మొండి వైఖరి విడనా డాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొ న్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెం ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు సిటీ పరిధిలోని 44, 45, 46 డివిజన్ల పారిశుధ్య కార్మికులు గాంధీ బొమ్మ సెంటర్లో ధర్నా నిర్వహించారు.నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 44,45,46 డివిజన్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు బుధవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ గౌరవా ధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చేసేంతవరకు పోరాటం కొన సాగిస్తామని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేయుచున్న కార్మికులు వివిధ రకాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ బెనిఫిట్స్ అందడం లేదని అన్నారు. చట్ట ప్రకారం వర్తించాల్సిన సెలవులు అమలు చేయడం లేదని అన్నారు. అన్ని విభాగాల కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకి స్కిల్డు, సెమిస్కిల్ జీతాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వర్కర్ సీనియర్ నగర కార్యదర్శి ఎం అశోక్, శ్రీకాంత్, మేరమ్మ, ఏడుకొండలు, మునిస్వామి పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనానికి యోగా అత్యంత కీలకం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలేటి వారి పాలెం లో 9వ అంతర్జా తీయ యోగా ది నోత్సవ వేడుకలు పాఠ శాల ప్రధానో పాధ్యాయులు కమల్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున హాజరై మాట్లాడుతూ యోగా భారతదేశంలో పుట్టి పెరిగి నేడు అంతర్జాతీయంగా ఎన్నో దేశాలు అనుసరి స్తున్నా యన్నారు. మనసు, శరీరం సమ్మితమై ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా అత్యంత కీలకం అన్నారు. యోగా ప్రక్రియ ద్వారా మానసిన ప్రశాంతత చేకూరుతుందని యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నా రు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా అంతర్గత శక్తి, మానసిక ప్రశాంతత, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, యోగాతో అన్ని వయసుల వారికి సంపూర్ణ ఆరోగ్యం కలుగు తుందన్నారు. అనంతరం విద్యార్థులచేత యోగా విన్యాసాలు ఆశక్తి గొలిపాయి. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపా ధ్యాయులు కె. ఐజాక్,యోగా గురువు ఈర్ల అనిల్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్‌పై విద్యార్థులకు అవగాహన అవసరం: మేనేజర్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ వ్యవస్థ, బ్యాంకు లావాదేవీల నిర్వహణపై విద్యార్థులకు బాల్యం నుండే అవగాహన అవస రమని స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారం, సూచనల మేరకు ఆంధ్రప్ర గతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో మండలంలోని ఆరు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక అక్ష రాస్యత మీద మండల స్థాయి క్విజ్ పోటీలు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో నిర్వహించారు. బ్యాంకు సేవలు గురించి వివ రిం చారు. క్విజ్ పోటీల్లో చుండి ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పోకూరు, నలదల

పూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు, ప్రథ మ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యా శాఖ అధికారి మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు కమల్ కుమార్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ బహుమతులు అందజేసి అభినం దించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఆ యా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పా ల్గొన్నారు.

SBFC | SMALL BUSINESS FINCREDIT

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్‌గుర్తింపుసంఖ్య: యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 28 జూన్, 2023 - ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.

వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎకౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎకౌంట్లకు చెందినవి.

నెల్లూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.16-2-230, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, క్రైజెస్ హైట్స్, గాంధీనగర్, పొగతోట, నెల్లూరు - 524001.
నెల్లూరు:AP00057013, AP00153785, AP00170951, AP00300736, AP00346220, AP00407637, AP00449302, AP00502447, AP00503718, AP00503893, AP00504347, AP00511631, AP00512301, AP00518811, AP00519205, AP00521590, AP00521874, AP00527459

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కలిగియున్నది.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సూర్యుడు భూమధ్యరేఖకు దూరం గా వెళ్లే జూన్ 21వ తేదీని 'వేసవి అయనాంతం' అంటారని నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్రరెడ్డి పేర్కొన్నారు.

నెహ్రూ యువ కేంద్ర సహకారంతో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నెల్లూరు దొడ్ల కౌసల్యమ్మ మహిళా కాలేజ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని 2014 డిసెంబర్ 11వ తేదీన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ఆమోదించి అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పరిచారన్నారు. ముం దు యోగా మాస్టర్ ముత్యా ల రవీంద్ర విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. శ్రీరామరాజు చారిట బుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామ రాజు మాట్లాడుతూ భారత దేశంలో వేల సంవత్సరాల క్రితం యోగా పుట్టిందని భావిస్తా రన్నారు. దేశంలో పురాతన కాలంలో రుషులు యోగాను అభివృద్ధి చేసి, ఆరోగ్య కరమైన జీవన శైలికి దాన్ని మరో పేరుగా మలిచారని వివ రించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసులు మాట్లాడుతూ యోగా మనిషి శారీరక ఆరోగ్యాన్నే కాకుండా మానసిక, ఆధ్యాత్మిక భావనలను కూడా సానుకూల పరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్‌రాజు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎ. వెంకటేశ్వర్లు, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్స్ బి ప్రసన్న, జి కరుణ కుమారి, టి భారతి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో: అంతర్జాతీయ యోగా దినోత్సవం సంద ర్భంగా హైకోర్టు ఆదేశాను సారం స్థానిక జిల్లా కోర్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆవ రణ లో అంతర్జాతీయ యోగా దినోత్స వం నిర్వహించారు. యోగ దినోత్సవం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని ప్రారం భించారు. యోగా గురువుల ద్వారా నిర్వహించామని న్యాయ మూర్తు లు, న్యాయ వాదులు కోర్టు సిబ్బందిచే యోగా అభ్యసనం చేయించారు. ఈ సందర్భం గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని మాట్లా డుతూ యోగా దేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక మానసిక ఆధ్యాత్మిక అభ్యాసం యోగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని పిఎల్‌ఎపియుఎస్ చైర్మన్ కె రామ శ్రీనివాసరావు, ఇతర న్యాయమూర్తులు బార్ ప్రెసిడెంట్ ఉమా మహేశ్వరరావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఈ కార్యక్రమంలో పా ల్గొన్నారు. జిల్లాలోని ఇతర న్యాయస్థానాలలో కూడా యోగా డేను పాటిం చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని జిల్లాలోని ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

150 మందికి నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర- నెల్లూరు: సహా రా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డి పాలెం లోని ఖజానగర్‌లో ఎంపీపీ ఉర్దూ బాలికల పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువు తున్న బాల బాలి కలు 150 మందికి నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు. దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ సంస్థ వారికి సొంత నిధులు ఏమీ లేవని, దాతల ద్వారా సేకరించి ఎన్నో కష్టాలతో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నా రన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద పిల్లలకు సొంత నిధులతో చేయడం చాలా సులభమైన కార్యక్రమం అని, దాతల ద్వారా సేకరించి వాళ్లను నొప్పించి తీసుకుని చేయడం చాలా కష్టంతో కూడిన పని అయినా వాళ్లు చేస్తున్నారంటే అభి నందిం చాల న్నారు. పిల్లలు బాగా చదువు కోవాలని, వాళ్ల తల్లిదండ్రులు తప్ప కుండా ప్రతిరోజు పిల్లలను బడికి పంపించాలని, ప్రతి పేదవాడు చదువుకునే మంచి అవకాశాలు ఉన్నాయని, మీ పిల్లల భవిష్యత్తు కోసం మీరు తోడ్పడాలని మనవి చేస్తు న్నానన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు షేక్ దాని బాష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూలుపై కేసు నమోదు చేయాలని నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బుక్స్, యూనిఫామ్ పై అధిక ఫీజులు వసూలు చేస్తున్న కేకేఆర్ గౌతమ్ స్కూల్స్ సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమిన ల్ కేసు నమోదు చేయా లని, ప్రభుత్వ నిబంధ నకు వ్యతి రేకం గా వి ద్యా సంవత్సరం ప్రారం భం అయిన వెంటనే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, పేరుతో వేళల్లో ఫీజులు వసూలు చేయడానికి వ్యతిరేకిస్తూ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేకేఆర్ గౌతమ్ స్కూల్ వద్ద ఆందోళన నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాల వద్దకు చేరుకున్న డిప్యూటీ డీఓ, ఎంఈఓ, వారం రోజులలో అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై నిబం ధన విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గతంలో ఎల్‌కెజి ,యూకేజీ బుక్స్ ఫీజు 3 వేల రూపాయలు నుండి ప్రస్తుతం 9 వేల రూపాయలకు నెల్లూరు నగరం రూరల్ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా పెంచారని, యూనిఫామ్ స్కూల్ వద్దే కొనాలని విద్యార్థుల్లో పేరెంట్స్‌ని ఇబ్బంది పెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. గతంలో ఉన్న ఫీజులు కాకుండా ఏ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో కూడా అమలు కావడం లేదని ఈ సంవత్సరం ఇష్టానుసారంగా ఫీజులు పెంచడం సిగ్గుచేటని డిప్యూటీ డిఈవో స్పందించి పర్మిషన్ లేకుండా నడుస్తున్న స్కూలు సీజ్ చేసి ప్రభుత్వ నార్మ్స్ ప్రకారం లేకుండా నడుస్తున్న స్కూలుపై చర్యలు తీసుకోవాలని సరైన పద్ధతిలో స్కూల్ బస్సులో 30 మంది ఎక్కాల్సిన బస్సులో 50 మంది ఎక్కిస్తున్నారన్నారు. ఇలా వ్యవ హరిస్తున్న స్కూల్ యాజమా న్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ప్రత్యేకంగా కేకేఆర్ గౌతమ్‌లో బుక్స్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, బస్సు ఫీజులు విపరీతంగా వసూలు చేస్తున్నారని దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కెకె ఆర్ స్కూలులో ఆందోళన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, సంతోష్ ,నరేంద్ర, కమిటీ సభ్యులు, సుకుమార్, హర్ష, పవన్, సోను, ఆరిఫ్ పాల్గొన్నారు.

ముగిసిన విఎస్‌యు డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహ పురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలో జూన్ 12 నుంచి ప్రారంభమైన డిగ్రీ పరీక్షలు ఈనెల 21వ తేదీ వరకు ఉదయం జరిగిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షలో మొత్తం 5511 మంది విద్యార్థులకు గాను 5115 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. ఈ పరీక్షలకు 418 మంది గైర్హాజరు కాగా పరీక్ష కేంద్రం శ్రీ సర్వోదయ డిగ్రీ కళాశాల నెల్లూరు లో ముగ్గురు విద్యార్థులు, వి ఆర్ ఐ ఏ ఎస్ డిగ్రీ కళాశాల నెల్లూరులో ఇద్దరు విద్యార్థులు, శ్రీ వేమా డిగ్రీ కళాశాల నాయుడు పేటలో ఒక విద్యార్థి డీబార్ అయ్యారు. మధ్యాహ్నం జరిగిన రెండవ సెమిస్టరు పరీక్షలో మొత్తం 9,629 మంది విద్యార్థులకు గాను 8,865 మంది హాజరు కాగా 794 మంది గైర్హాజరు కాగా, పరీక్ష కేంద్రం జగన్స్ డిగ్రీ కళాశాల నెల్లూరులో ఐదుగురు విద్యార్థులు శ్రీ ప్రతిభ డిగ్రీ కళాశాల సూళ్లూరుపేటలో ఆరు గురు విద్యార్థులు, విక్రమ్ డిగ్రీ కళాశాల సూళ్లూరుపేటలో ఒక విద్యార్థి , శ్రీ సర్వోదయ డిగ్రీ కళాశాల లో ఒక విద్యార్థి, ఎస్ వి ఎస్ ఎస్ సి డిగ్రీ కళాశాల సూళ్లూరుపేటలో ఏడు గురు విద్యార్థులు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విడవలూరులో ముగ్గురు విద్యార్థులు, జగన్స్ డిగ్రీ కళాశాలలో ఐదు గురు విద్యార్థులు డీబార్ అయ్యారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రభుత్వం వారు నిర్దేశించిన ప్రకారం కోవిడ్ - 19 నిబంధనలను పాటిస్తూ విద్యార్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతిం చారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మాస్కులు ను తప్పనిసరి చేస్తూ భౌతిక దూరం పాటిస్తూ పరీక్షలు నిర్వహిం చారని పరీక్షల నిర్వాహణా ధికారి డా.ఆర్. ప్రభాకర్ తెలిపారు.

పక్కాగా భూ సర్వే నిర్వహించాలి
ట్రైనీ కలెక్టర్ విద్యాధరి

విశాలాంధ్ర - కలువాయి : కలువాయి మండలంలో జరుగుతున్న భూరి సర్వేపై ట్రైనీ కలెక్టర్ విద్యాధరిఆర్డీవో ఆత్మకూరు కరుణ కుమారి తో కలిసి భూ సర్వే జరిగే ప్రాంతాలలో తనిఖీ నిర్వహించారు. భూసర్వే రైతులకి అవ గాహన కల్పించి వాళ్లతో మమేకమై భూ సర్వేని త్వరితగతిన పూర్తి చేయాలని వీఆర్వో రెవెన్యూ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కరుణ కుమారి, మండల తహశీల్దార్ స్వర్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఒత్తిడి జయించాలంటే యోగా చేయాలి: కమిషనర్

విశాలాంధ్ర - కావలి: అన్నిరకాల శారీరిక, మాన సిక ఒత్తిడిలను జయించాలంటే ప్రతిరోజూ యోగా చేయాలని కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్ పేర్కొ న్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినం సందర్భంగా జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ దొడ్ల రామచంద్రా రెడ్డి ఇండోర్ స్టేడియంలో సామూహిక యోగ ప్రదర్శన నిర్వహిం చారు. కావలి పట్టణంలోని పలు యోగ, ధ్యాన శిక్షణ కేంద్రాలకు చెందిన యోగ సాధకులు, పలు విద్యా సంస్థలకు చెందిన యన్ సి సి, యన్ యస్ యస్ వాలంటీర్లు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. కావలి రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ ల సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్డి క్రాస్ నిత్యాయోగా సాధనా కేంద్రం కు చెందిన జనార్దన్ గురూజీ, సత్యాన్వేషణ యోగ కేంద్రం నిర్వాహకులు సావిత్రి గురూజీలు ఈ సంవత్స రానికి అంతర్జాతీయంగా నిర్దేశించిన యోగ, ధ్యానం లను అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ కిరణ్ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో యోగ ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, యోగ శిక్షకులు రాజగోపాల్ గురూజీ, వెంకట రెడ్డి గురూజీ, డాక్టర్ ఆనంద్ తదితరులు జ్యోతిప్రజ్వలన చేసారు. యోగ ప్రదర్శనల అనంతరం కావలి పట్టణంలో యోగ కేంద్రాలు నిర్వహిస్తున్న ఇందిరనాయుడు, రమేష్, శ్రీహరి, శ్రీనివాస్, స్వర్ణలత, రాజేంద్ర, డాక్టర్ మాధవి లత, భాస్కర్ రెడ్డి మాస్టర్ లను జ్ఞాపికలతో సత్కరిం చారు. రెడ్ క్రాస్, రోటరీ యోగ ప్రమోటర్లు నల్లూరి రవికుమార్, హరినారప రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయచంద్ర నాయుడు, రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, మాల్యాద్రి, యన్ సి సి, యన్ యస్ యస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై పాఠశాల పిల్లలకు అఖిల భారత క్విజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 20 ఈవెంట్‌లలో భాగంగా 8, 9,10వ తరగతి విద్యార్థులకు పాఠశాల ఆర్థిక అక్షరాస్యతను అందించాలనే లక్ష్యంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ "ఆర్థిక అక్షరాస్యతపై పాఠశాల పిల్లలకు అఖిల-భారత క్విజ్" నిర్వహిస్తోందని కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశాల మేరకు, కెనరా బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ టి శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవాని 21.6.2023తేదీన నెల్లూరు జిల్లాలోని మొత్తం 337 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన అన్ని మండల కేంద్రాలలో క్విజ్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఇద్దరు విద్యార్థులు క్విజ్‌లో పాల్గొన్నారు. మండల స్థాయిలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు రూ.5000 నగదు ప్రోత్సాహకంతో ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి విజేతలకు రూ.4000 నగదు ప్రోత్సా హకం, తృతీయ బహుమతి విజేతలకు రూ. 3000 నగదు ప్రోత్సాహకం అందచేశారు. అన్ని మండలాల్లోని మొదటి బహుమతి విజేతలు ఈ నెల 28వ తేదీన షెడ్యూల్ చేసిన జిల్లా స్థాయి క్విజ్‌లో పాల్గొంటారు. క్విజ్ కంటెంట్ నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్(ఎన్‌సిఎఫ్‌ఇ) బజ్జీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. జి -20 ఫోరాతో సహా బ్యాంకింగ్, ఆర్థిక రంగం, ఆర్థిక వ్యవస్థకు సంబంధిం చిన ప్రస్తుత అంశాల పై జిల్లా స్థాయి క్విజ్ నిర్వ హిస్తున్నారు.

యోగా సాధనతో సంపూర్ణ జీవనం సాధ్యం:మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం పెంపొంది తద్వారా సంపూర్ణ జీవనం సాధ్య మ వుతుందని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్' నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎ.సి.సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో బుధవారం ఉదయం నిర్వహించిన యోగా సాధనా తరగతుల్లో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ యోగా సాధన ద్వారా చక్కటి శరీర ఆకృతిని పొందవచ్చని, ఆధ్యాత్మికత, శ్వాస మీద ధ్యాస, ధ్యానం వంటి వివిధ ప్రక్రియలతో శారీరక, మానసిక ధృడత్వాన్ని సాధించగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగా సాధనను భాగంగా చేసు కుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని మేయర్ ఆకాంక్షించారు. ఆరోగ్యకరమైన కు టుంబంతో చైతన్య వంతమైన సమాజాన్ని నిర్మించ గలమని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, సెట్నల్ సి.ఇ.ఓ పుల్లయ్య, ఆయుష్ వైద్యులు డా.వినోద్, రామచంద్ర మిషన్ ప్రతి నిధులు, ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియే షన్ సభ్యులు, యోగా శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యర్థుల గుండెల్లో కాక పుట్టిస్తున్న కాకర్ల

- నియోజకవర్గం ఎనిమిది మండలాల్లో విస్తృత పర్యటనలు
- సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు
- అన్నా కాంటీన్, చలివేంద్రాలతో పేద ప్రజలతో మమేకం
- విరివిగా పేదలకు ఆర్థిక సహాయం
- పలు దేవస్థానాలకు భారీగా విరాళాలు
- ఉదయగిరి కోటపై టిడిపి జెండా రెపరెపలాడిస్తానంటున్న కాకర్ల సురేష్

విశాలాంధ్ర- వరికుంటపాడు: నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన నియోజకవర్గం ఉదయగిరి.. ఉదయగిరి ఫలితం జిల్లాలోని మిగతా అసెంబ్లీ స్థానాలపై ప్రభావం ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అటువంటి ఉదయగిరి నియోజకవర్గంలో తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు , ఆర్థిక సహాయాలు చేస్తూ విలక్షణ రాజకీయాలకు తెర తీసిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్, నియోజక వర్గంలోని ఎనిమిది మండలాల్లో అతి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా సొంత క్యాడర్ ను ఏర్పాటు చేసుకున్నారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఏ చిన్న కార్యక్రమం జరిగినా స్వయంగా హాజరవుతూ గ్రామాల్లోని ప్రజలతో మమేకం అవుతున్నారు. నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరికి నిత్యం అందు బాటులో ఉంటూ వివాహ శుభకార్యాల్లో, దేవస్థాన వేడుకల కార్యక్రమాల్లో చురుగ్గా పా ల్గొంటూ ప్రజలకు టిడిపిపై అవగాహన కల్పిస్తూ తనదైన శైలిలో రాజకీయాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయగిరి నియోజక వర్గానికి స్థానికుడు కావడం సొంతంగా బలం బంధు వర్గం ఉండడం ఆయనకు ప్రధానంగా కలిసివచ్చే అంశాలు. సంజీవని ఆరోగ్య రథం ద్వారా లక్షలాది రూపాయలు విలువచేసే మందులు వైద్యం పేద ప్రజలకు అందిస్తూ పార్టీలకతీతంగా మంచి పేరు సంపాదించారు. వింజమూరులో అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు సుమారు 500 నుంచి 700 మందికి కేవలం ఐదు రూపాయలతో భోజనం అందిస్తూ సమాజ సేవలో తనకు ఎవరు సాటి రారని నిరూపించుకున్నారు. నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో వేలాది రూపాయల ఖర్చుతో ఎన్నో చలివేంద్రాలను ఏర్పాటు చేసి పేద ప్రజల దప్పికను తీర్చిన వ్యక్తిగా అందరికీ సుపరిచితులయ్యారు. ప్రస్తుత ఉదయగిరి నియోజకవర్గం రాజకీయం మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సస్పెన్షన్ తర్వాత అనూహ్య మలుపులు తిరుగుతోంది. మేకపాటి ప్రత్యక్షంగా టిడిపి అభ్యర్థికి అండగా ఉంటానని చెప్పడం కొసమెరుపు. ప్రస్తుతం ఉదయగిరి నియోజక వర్గం లో ఏ ఇద్దరు రాజకీయాల గురించి చర్చించినా ఈ దఫా కాకర్ల సురేష్ గెలవ బోతున్నాడనే సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళ్లినట్లు చర్చించు కుంటున్నారు. ప్రస్తుతం నియోజక వర్గం లో వైసీపీలో ఏర్పడి న శూన్య తను కాకర్ల తన విజయానికి పునాది గా చేసుకుంటూ క్యాడర్ ని ఎప్పటి కప్పుడు ఉత్తేజపరుస్తూ యువ కులను సిద్ధం చేసుకుంటూ ముందుకు సాగుతు న్నారు. ఫోన్ ద్వారా విశాలాంధ్ర రిపోర్టర్ కాకర్లను సంప్రదించగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉదయగిరి నియోజకవర్గం ను 175 నియోజకవర్గాల్లో తన మార్క్ అభివృద్ధిని చూపిస్తానని, టిడిపి చేసే అభివృద్ధి తాత్కాలిక అభివృద్ధి కాద ని ముందు చూపుతో నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ లు మన బిడ్డల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసే విధంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పై పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందని వైసీపీ అభ్యర్థులు చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ఉదయగిరి కోటపై టిడిపి జెండా రెపరెప లాడిస్తానని తెలిపారు.

రాపూరు మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షురాలు రాజీనామా

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు 1 పదవికి మండల ప్రజా పరిషత్ చైర్మన్ కుమ్మరిగుంట ప్రసన్న రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె తన రాజీనామా పత్రా న్ని బుధవారం జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీ వికి అందజేశారు. ఉపాధ్యక్షు రాలు 1 గా వున్న తాను ఈ నెల 9వ తేదీ జరిగిన ఎంపీపీ ఎన్నిక లో తాను ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నికయి నందున పంచా యతీ రాజ్ చట్టం ప్రకారం ఒక పదవి లోనే కొన సాగవలసి ఉన్నందున తన ఉపాధ్య క్షు రాలు 1 పదవికి రాజీనామా చేస్తు న్నట్లు ఎంపీపీ కుమ్మరి గుంట ప్రసన్న తెలిపారు.

ఫైనాన్షియల్ లీటరసీపై క్విజ్ పోటీలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఫైనాన్షియల్ లిటరసీపై మండల స్థాయి క్విజ్ పోటీ లను స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. ప్రథమ బహుమతిని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల, కందుకూరు విద్యార్థులు నీలం యశ్వంత్ కుమార్ (10 వ తరగతి) దగ్గుపాటి జస్టిన్ (9 వ తరగతి) సాధించారు. ద్వితీయ బహుమతి విశాల్ ఏపీ మోడల్ స్కూల్, జి. మేక పాడు వి 2 లు 1. హేమ వర్ధన్ (10 వ తరగతి) బి అశ్మిత (9 వ తరగతి) సాధించారు. తృతీయ బహుమతిని జడ్‌పిహెచ్‌ఎస్, మాచవరం విద్యార్థు లు ఒకె లక్ష్మీ కవిత (10 వ తరగతి - 9 వ తరగతి సాధిం చారు. ఆఫ్రిన్ కందుకూరు ఈ కార్యక్రమాన్ని కెనెరా బ్యాంకు శాఖ వారు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంఇవో-1 ఎస్. వెంకటేశ్వర నాయక్, ఎంఈవో -2 కెవి. సుబ్బారెడ్డి, జడ్‌పి బాలుర హైస్కూలు హెచ్‌ఎం ఎంనర సింహ మూర్తి, అబ్జర్వర్ ఎం రమణయ్య, నోడల్ ఆఫీసర్ ప్రదీప్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.4వేలు, తృతీయ బహుమతి రూ.3వేలు చొప్పున అందజేశారు.

ఆరోగ్య జీవన విధానానికి యోగ అత్యంత కీలకం
- బిజెపి జిల్లా నేత బోలా

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం కాగితలపూరు గ్రామ నివాసం లో బుధవారం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు బిజెపి జిల్లా నేత బాల శ్రీనివాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ భారతదేశంలో పుట్టి పెరిగి నేడు అంతర్జాతీయంగా ఎన్నో దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. మనసు, శరీరం ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగ అత్యంత కీలకం అన్నారు.2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్య రాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు.ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారన్నారు. యుజ్ అనగా 'కలయిక' అనే సంస్కృత ధాతువు నుండి 'యోగ' లేదా 'యోగం' అనే పదం ఉత్పన్న మైందన్నారు. ఈ ఏడాది యోగా దినోత్సవం థీమ్ అందరి ఆరోగ్యం సంక్షేమం కోసం యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీనికి కారణం ఉత్తరార్థ గోళంలో అత్యధిక పగటి సమయం ఉంటుందని, ఎక్కువ పగటి సమయం ఉండడంతో నేడు యోగా దినోత్సవంగా జరుపుకోవడం 2015 జూన్ 21 నుంచి ప్రారంభమైందని తెలిపారు.

మాజీ ఎంపీపీ తల్లి ఉత్తర క్రియల్లో మెట్టుకూరు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మాజీ ఎంపీపీ ఇసళ్ల సూర్య ప్రకాష్ యా దవ్ తల్లి ఇసళ్ళ నారాయ ణమ్మ ఉత్తర క్రియలు బుధవారం సిద్దవరం గ్రా మంలో నిర్వహించారు. సంప్రదాయ బద్దంగా జరిగిన ఈ ఉత్తర క్రియలకు ఉదయగిరి నియోజక వర్గం వైసీపీ పరిశీలకులు మెట్టు కూరు ధనంజయ రెడ్డి హాజరై ఇసళ్ళ నారాయణమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

ఆదర్శపాఠశాల విద్యార్థులకు మొదటి బహుమతి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని వలేటివారిపాలెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్న త పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో వలేటి వా రి పాలెం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజ ర్ రాజశేఖర్ ఆధ్వర్యం లో మండలం లోని ఆరు పాఠశాలకు మండల స్థాయిలో విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత మీద క్విజ్ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో చుండి ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హుత్వికా సాయి కోటి, ప్రగడ రమేష్ లకు మొదటి బహుమతి సాధించి నట్లు ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దీనికి సంబంధించి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ తరుపున 5 వేలు రూపాయలు, ప్రశంసా పత్రం బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ విద్యార్థులకు అందజేశారని తెలిపారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 28వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే క్విజ్ పోటీలకు హాజరవు తారని తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వ ర్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినం దించారు.

విద్యార్థుల భవితకు బంగారు బాటలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయడానికే పాఠశాల ప్రారంభమైన తొలిరోజే జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశామని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి డిజిటల్ బోధన అందించడానికి స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుండే ఇంగ్లీషులో ప్రావీణ్యం సంపాదించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి టోఫెల్ సర్టిఫికెట్లు కూడా జారీ చేయనున్నామని తెలిపారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థినిలు బడి మాని వేయకుండా ప్రతి మండలంలోని ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా మార్చామని తెలిపారు. పేద విద్యార్థులు కూడా సిబిఎస్‌ఈ సిలబస్ లో చదువుకొని రాబోవు రోజు ల్లో పోటీ పరీక్ష లకు సిద్ధం కావాలనే ఆత్మవిశ్వాసాన్ని నింపు తు న్నామన్నారు. అ నం తరం విద్యార్థు లం ద రికీ జగనన్న విద్యా కానుక కిట్లు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. పెంచలశ్యాం, మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్, మండల పరిషత్ అధ్యక్షులు మన్నేపల్లి శ్రీనివాసులు, ప్రధానోపా ధ్యాయురాలు ఎం. సుజాత,జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, నగర పంచాయతీ కౌన్సిలర్స్ మోర్ల జయంతి, మల్లారెడ్డి,యానాదిరెడ్డి, సత్యనారాయణ, సి.ఆర్.పి. ఎస్.మల్లేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు గుంటూరు వెంకటేశ్వ ర్లు, ప్యారెట్స్ కమిటీ సభ్యులు లక్ష్మీ ఉమా, జయలక్ష్మి, కల్పన, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలుర హైస్కూల్ లో క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశా లలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా అఖిల భారత స్కూల్ క్విజ్ పోటీ లు బుధవారం ఆంధ్రప్రగతి గ్రామీ ణ బ్యాంక్ మేనేజర్ కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోటీలు నిర్వ హిం చారు. ముఖ్య అతిథిగా రాపూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పాల్గొన్న కార్యక్రమంలో విజేతలకు బహు మతులు అందించారు. మొదటి బహు మతి రాపూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మహేష్, మస్తానయ్యకు రూ.5 వేలు, రెండవ బహుమతి కండలేరు ఏపి గురుకుల పాఠశాల విద్యార్థినిలు అమృత, కౌసల్యలకు రూ .వేలు, జెడ్ పి హైస్కూ ల్ వెపి నాపి కార్తీక, గోవర్ధన్ లకు మూడవ బహుమతి రూ.3 వేలు బహుమ తులు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థి ని, విద్యార్థులు పాల్గొన్నారు.

వసుధైక కుటుంబ స్ఫూర్తితో యోగ

- యోగా ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం
- భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి సూరి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వసుధైక కుటుం బ స్ఫూర్తిని యోగ ప్రతిబింబిస్తోందని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసా యి సూరి తెలిపారు. భారతీయ సంస్కృతి లో భాగమైన యోగకు, ప్రపంచమంతా గౌర వాన్ని అందిస్తోందని, ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగను అభ్యసించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్స వాన్ని పురస్క రించుకుని నెల్లూరు సరస్వతి నగర్ లో ఉన్న అక్షర విద్యాలయంలో కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖ, స్వర్ణభారత్ ట్రస్ట్, అక్షర విద్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్ర మం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా సామూ హికంగా యోగా సనాలు వేశారు. ఈ సందర్భంగా అక్షరాల రూపం లో విద్యార్థులు చేసిన యోగ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మానసిక వికా సానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చిన్నతనం నుంచి యోగను నిత్య జీవితంలో భాగం చేసుకోవటం ద్వారా మాన సిక స్థిరత్వం లభిస్తుందని, తద్వారా జ్ఞాపకశక్తి, ఆలోచనా శక్తి పెరుగు తుందనే విషయాన్ని పరి శోధనలు సైతం రుజువు చేశాయని పేర్కొన్నారు. చదువుతో పాటు ఆట పాటలు, వ్యాయామం విద్యార్థుల వికాసానికి అవసరమనే విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి అందుకు ప్రత్యేక సమయాన్ని అందించాలని సూచించారు. అక్షర విద్యాలయం ప్రిన్సిపల్ కుముద మాట్లా డుతూ నిత్యం విద్యార్థులకు యోగాను నేర్పించేందుకు అక్షర విద్యాలయంలో ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేశారని తెలిపారు. యోగా కోసం ప్రత్యేకంగా ఓ ఉపాధ్యా యుడిని కూడా నియమించి విద్యార్థులకు యోగాస నాలను నేర్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థు లంతా ఈ అవకాశాన్ని విని యోగించుకుని ఆరోగ్యా న్ని పెంపొందించుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యలో భవిష్యత్తును ఉన్నతంగా సాగిం చాలంటే ఇప్పటి నుంచే యోగ, వ్యాయామం వంటివి అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో అక్షర విద్యాలయం ఉపాధ్యాయులు, బోధనే తర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాల జేపసి కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి జేఏసీ నెల్లూరు జిల్లా అధ్యక్షు లు బి.నవీన్ ఆధ్వర్యంలో, రాపూరులోని ప్రభుత్వ సివికే గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో, నూతన జేఏసీ కమిటీ సభ్యులను 2023- 24 నూతన అకాడమిక్ ఇయర్ స్వాగతిస్తూ నూతన జేఏసీ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. జేఏసీ నూతన కమిటీ సభ్యులుగా రాపూరు మండల జేఏసీ అధ్యక్షులుగా దాసరి మోషే, సివికే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రసిడెంట్ గణేష్, డిగ్రీ కాలేజ్ ప్రసిడెంట్ నరసింహులును నియమించారు. నెల్లూరు జిల్లా జేఏసీ అధ్యక్షులు నవీన్ చేతుల మీదగా నూతన పదవులు పొందిన వారికి జేఏసీ లెటర్ ప్యాడ్లను అందించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా జేఏసీ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వున్నా తమ దృష్టికి తీసుకు వస్తే తక్షణమే స్పందించి పరిష్కారం చేస్తామని విద్యార్థి జేఏసీ బి.నవీన్ తెలిపారు. జేఏసీ పదవులు పొందిన వారు విద్యా ర్థులకు ఉపయోగపడేలా కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. ఫీజులు కోసం విద్యా ర్థులు ఇబ్బంది పెట్టినా, టీచర్లు పిల్లల్ని ఇబ్బంది పెట్టినా తమ దృష్టికి తీసుకొస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాపూరు సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జెపసి నూతన కమిటీ వేసినందుకు తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి శైలేష్, సోక నరసింహ, మనోజ్, రేపూరి నరసింహ, రేవంత్, వినయ్, పూర్ణ, సుబ్బు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షరమే ఆయుధం

విశాలాంధ్ర- నెల్లూరు: విద్యార్థుల ఉన్నతి కి అక్షరమే ఆయుధమని బుచ్చి రెడ్డి పాలెం మం డల విద్యాశాఖాధికారి-2 పాతపాటి వెంకట రత్నం అన్నారు. బుచ్చిరెడ్డి పాలెం నగర పంచా యతీలోని రామ చంద్రాపురం ప్రాథ మి కోన్నత పాఠశాలలో బుధవారం అక్షరా భ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అక్షరాభ్యాస కార్యక్ర మానికి అవసరమైన విద్యా సామాగ్రిని బుచ్చిరెడ్డి పాలెంకు చెందిన దొడ్ల కోదండ రామిరెడ్డి మేనల్లుడు తిరుపతి వాసి సాఫ్ట్వేర్ నిపుణులు సి.అయ్య ప్ప చరణ్ రెడ్డి అంద జేయడం ఆనందంగా ఉందన్నారు. 150 మంది పిల్లలకు అవసర మైన పలకలు, నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్స్, విద్యా సామాగ్రి అందజేసి స్ఫూర్తి గా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఎంతో కొంత సహాయం చేయా లనే గుణాన్ని అలవర్చుకో వాలని తెలిపారు. గత 25 సంవత్సరపుల నుండి పిల్లలకు అవ సరమైన విద్యా సామాగ్రిని పంపిణీ చేసి, ఈ విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో 21 మంది పిల్లలను చేర్పించిన జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.ప్రభుత్వ పాఠశా లలో నాణ్యమైన విద్య, తదితర సౌకర్యా లను వినియోగించుకొని తల్లిదండ్రు లు పిల్లలను క్రమం తప్పకుండా పంపాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు చింతం రెడ్డి శ్రీనివా సులు రెడ్డి, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండి కోట సుధీర్ కుమార్, ఉపాధ్యా యులు మున్వర్, వేణు, బ్రహ్మారెడ్డి, నిర్మల, విజయకుమారి, విద్యార్థు లు తల్లి దండ్రులు పాల్గొన్నారు.